# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికాప్రకటన-1 తేది. 02-11-2014

రెండు రోజుల పర్యటన కోసం ఛత్తీస్ గఢ్ వచ్చిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావుకు రాయ్‌పూర్ స్వామి వివేకానంద విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఛత్తీస్ గఢ్ రాష్ట్ర రవాణా, పర్యావరణ శాఖ మంత్రి రాజేష్ మునత్ ఆధ్వర్యంలో ఆ రాష్ట్ర ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు, రాయ్‌పూర్ జిల్లా కలెక్టర్, ఎస్‌పి తదితరులు విమనాశ్రయానికి వచ్చి స్వాగతం పలికారు. రాష్ట్రావతణ దినోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో కేసిఆర్ తమ రాష్ట్రానికి రావడం పట్ల వారంతా ఆనందం వ్యక్తం చేశారు. కేసిఆర్ ను రాష్ట్ర గౌరవ అతిథి హోదాలో స్వాగతించారు. విమనాశ్రయం నుండి ముఖ్యమంత్రి దుర్గ్, బెమ్మెత్రా జిల్లాల్లో పర్యటనకు వెళ్లారు. ముఖ్యమంత్రి రమణ్ సింగ్ ఆదేశాలతో అక్కడి ప్రభుత్వం కేసిఆర్ కు అత్యంత పటిష్టమైన భద్రత, భారీ కాన్వాయ్, ప్రోటోకాల్ లాంఛనాలు ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి కూరగాయలు, పండ్ల తోటల పరిశీలనకు వెళుతుండటంతో తగు సమాచారం అందించడానికి వీలుగా వ్యవసాయ కమీషనర్ తో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లు కూడా కేసిఆర్ వెంటే ఉన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామాలలో తిరుగుతున్నప్పుడు ఆయా కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యేలు కూడా పాల్గోన్నారు. ముఖ్యమంత్రి వెంట ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, ఢిల్లిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలాచారి, సిఎంఓ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగరావు తదితరులు కూడా ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం